నేడే పోలింగ్

- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్
- జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాల బరిలో 45 మంది అభ్యర్థులు
- 6,99,203 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- జిల్లావ్యాప్తంగా 785 కేంద్రాలు
- విధుల్లో సుమారు 3,782 మంది సిబ్బంది
- ప్రత్యేక పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు
- అమల్లో 144 సెక్షన్

కోరుట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి సామగ్రితో బస్సు ఎక్కుతున్న సిబ్బంది

ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సులో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

జగిత్యాల, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): నేటి అంసెబ్లీ ఎన్నికలకు ఉమ్మడి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశారు. 12 నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ జరగనున్నది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు జిల్లా ఎన్నికల అధికారి యాస్మిన్‌భాషా ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 785 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందుకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్స్‌ను కేటాయించారు.

జగిత్యాలలో

కీలకమైన జగిత్యాల నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 2,31,468 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 254 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 307 మంది పీఓలు, ఏపీఓలు 306, ఓపీఓలు 611, ఎంఓలు 59 మొత్తం సిబ్బందిని కేటాయించగా, 1220 మంది విధులకు హాజరయ్యారు. ఆయా కేంద్రాల పరిధిలో 333 సీసీటీవీ కవరేజ్‌తో పాటు 194 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

కోరుట్లలో..

కోరుట్ల నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 2,40,855 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 262 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 316 మంది పీఓలు, ఏపీఓలు 317, ఓపీఓలు 631, ఎంఓ 94, మొత్తం సిబ్బందిని కేటాయించగా, 1286 మంది సిబ్బంది విధులకు హాజరయ్యారు. ఆయా కేంద్రాల పరిధిలో సీసీటీవీ కవరేజ్‌తో పాటు, 187 వెబ్‌కాస్టింగ్‌తో చేస్తున్నారు.

ధర్మపురిలో..

ధర్మపురి నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 2,26,880 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 269 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 326 మంది పీఓలు, ఏపీఓలు 325, ఓపీఓలు 647, ఎంఓలు 81 కేటాయించగా, మొత్తం సిబ్బందిని 1379 కేటాయించగా, 1276 మంది విధులకు హాజరయ్యారు. 344 కేంద్రాల్లో సీసీటీవీ కవరేజ్‌తో పాటు 165 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేస్తారు.

పోలీసు పహారా

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ప్రత్యేక పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. మొబైల్ వాహనాలకు కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా ఈ వాహనాలకు ఉన్న కెమెరాలు కంట్రోల్ రూంకు సమాచారం అందించడమే కాకుండా దృశ్య రూపంలో చూపించే ఏర్పాట్లు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు లోకల్ పోలీసులు, ఐదుగురు సెంట్రల్ ఫోర్స్ పహారా ఉంటుంది. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో నలుగురికి మించి గుమిగూడి ఉంటే కేసు నమోదు చేసే అవకాశాలున్నాయి. పార్టీల కార్యకర్తలు, నాయకులు కండువాలతో ప్రచారం చేయరాదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

55 రోజుల్లో మొత్రం ప్రక్రియ

అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ ఇచ్చారు. నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ వెంటే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై, 10న ముగిసింది. 13న స్రుట్ని, 15న ఉపసంహరణ ప్రక్రియ సాగింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడింది. నేడు పోలింగ్ కాగా, మరో మూడు రోజుల్లో అంటే.. వచ్చే నెల3న కౌంటింగ్ జరగనున్నది. మొత్తంగా ఎన్నికల ప్రక్రియ 55 రోజుల్లో ముగుస్తున్నది.

కోరుట్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద కౌంటింగ్ మిషన్ పనితీరును పరిశీలిస్తున్న సిబ్బంది

కోరుట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఎన్నికల సామాగ్రిని పరీక్షిస్తున్న సిబ్బంది

ప్రజలే నా బలం.. బలగం

- చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తా
- చావునోట్ల తలపెట్టి తెలంగాణను సాధించిన నాయకుడు కేసీఆర్
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్
- దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

గంగాధర, నవంబర్ 29: 'ప్రజలే నా బలం.. బలగం. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు ఓటేసి గెలిపిస్తే చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తా. చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారు' అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం దీక్షా దివస్ సందర్భంగా మండలంలోని బూరుగుపల్లిలో బీఆర్ఎస్ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. అనంతరం మధురానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక బిడ్డనైన తాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. స్థానికేతరులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు వారంటీ లేదని, 60 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. స్థానికంగా ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో గంగాధర, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, సర్పంచులు వేముల అంజిలావణ్య, వేముల దామోదర్, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, దూలం శంకర్‌గౌడ్, తోట నాంపెల్లి, గడ్డం స్వామి, వాసాల గంగాధర్, మడ్లపెల్లి రమేశ్, నల్ల నరోత్తంరెడ్డి, తూము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★ I, SAYADA NAZIA BADAR, W/o. Mohammed Abdul Salam, R/o. 6-6-363, Saheth Nagar, Karimnagar, TS. Changed My Name as SAYYADA NAZIA BADAR, W/o. Mohammed Abdul Salam.
NT-313031

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194